LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

అక్టోబర్ 2016

## జీవితాన్ని మార్చివేసిన సాధారణ శస్త్రచికిత్స


శస్త్రచికిత్స ముందు


శస్త్రచికిత్స తరువాత

ఒడిషాలోని పూరీ జిల్లా నిమపారాకు చెందిన వాణిశ్రీకి మెల్లకన్నుండటంతో అందరూ ఎగతాళి చేసేవారు. దీనిని సరిచేయవచ్చని తెలియక ఆమె అది తన దురదృష్టమని సరిపెట్టుకున్నది. ఆమె కుమారుడు ఎంబిబిఎస్‌లో చేరాక పరిస్థితి మారింది. అతని సలహామేరకు భుబనేశ్వర్ ఎల్విపిఇఐలోని మెల్లకన్ను విభాగానికి వచ్చిన ఆమెకు డా వివేక్ వార్కాడ్ చికిత్స చేసారు. మెల్ల సరిచేయించుకున్న ఆమె ఇప్పుడు తన చుట్టుపక్కల ఉన్న ఇతర రోగులలో అవగాహన పెంచడానికి కృషి చేస్తున్నది.

## స్వతంత్ర జీవనం



ఒడిషా రాయగడ జిల్లాలోని బిష్ణుగుడాకు చెందిన 51 ఏళ్ల శ్యాం రోజువారీ కూలీగా పనిచేస్తూ రోజుకు 200 రూపాయలు సంపాదిస్తున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం చూపు తగ్గుతూ ఉండటం వలన అతను పని మానివేసి ఇంటికి పరిమితమవాల్సి వచ్చింది. నరైన్‌దాస్ అండ్ మొర్బాయి బుధరాణి ఐ సెంటర్లోని ఎల్విపిఇఐ ఉద్యోగి ఒకరు కంటిపరీక్ష చేయించుకొమ్మని సలహా ఇచ్చారు. అతని రెండు కళ్లల్లో శుక్లాలు ఉన్నాయని గుర్తించి డా సుచిస్మిత మిశ్రా శస్త్రచికిత్స చేసారు. ప్రస్తుతం శ్యాం సంతోషంగా, స్వతంత్రంగా జీవిస్తున్నాడు.

మా బాబు ఎడమకంటిలో కార్నియా అపారదర్శకతో 2015 నవంబర్లో ఢిల్లీలో పుట్టాడు. ఒక డాక్టర్ మమ్మల్ని హైదరాబాద్‌లోని ఎల్విపిఇఐకు కార్నియా మార్పిడికై తీసుకువెళ్ళమని సూచించారు. ఆయన ప్రకారం చిన్న పిల్లల చికిత్సకు ఇది ఉత్తమ కేంద్రం. మా మొదటి సందర్శనలో రోజంతా పరీక్షలు చేసిన తరువాత డా ప్రవీణ్ వి కృష్ణ ఈ ప్రత్యేక కేసులో అవకాశాలు చాలా తక్కువని చెప్పారు. జయ్‌కి జలుబు, దగ్గు ఉండటంతో నిరాశతో ఢిల్లీకి తిరిగివెళ్ళిపోయాము. ఒక నెల తరువాత మరిన్ని పరీక్షల కోసం తిరిగివచ్చాము. చివరికి దేవుడు మా ప్రార్థనలు విన్నాడు. అన్ని పరీక్షలూ సరిగ్గా ఉన్నాయి. డా మురళీధర్ రామప్ప 2016 మేలో శస్త్రచికిత్స చేసారు. మాకు కలిసినవారిలో ఆయన అత్యుత్తమ డాక్టరు – చాలా మర్యాద, ఎంతో సున్నితమైన వ్యక్తి. ఇప్పటివరకూ మేము హైదరాబాదుకు ఏడుసార్లు వచ్చాము. ప్రతిసారీ ఆయన సాధ్యమైనంత సహాయం చేసారు. సిబ్బంది ఎంతో స్నేహపూర్వకంగా, నిబద్ధతగా ఉన్నారు. పరిశుభ్రతపరంగా ఇంత పెద్ద ఆసుపత్రిని బాగా నిర్వహిస్తున్నారు. కార్నియా దాతలకు కూడా నేను కృతజ్ఞురాలిని. వారివలననే జయ్ శస్త్రచికిత్స కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకపోయింది. ఇప్పుడు తన రెండు కళ్ళతో చూడగలుగుతున్నాడు. తమ బిడ్డలకు ఉత్తమమైనదానిని ఎంచుకొమ్మని తల్లిదండ్రులకి సలహా ఇస్తున్నాను – ఎల్విపిఇఐ, హైదరాబాద్. పిల్లలు ప్రధానం అని మనం వాళ్లకు చెప్పనక్కరలేదు ఎందుకంటే వారికది ముందే తెలుసు. పిల్లల కోసం ఒక ప్రత్యేక అంతస్థుని ఏర్పాటు చేసారు. ప్రపంచం నలుమూలలనుంచి వచ్చిన పిల్లలను అక్కడ మనం చూడవచ్చు.

ధన్యవాదాలు డా మురళీధర్ రామప్ప మరియు ఎల్విపిఇఐ, హైదరాబాద్ ! ఇదే విధంగా చిరునవ్వులను విస్తరించండి !

కృతజ్ఞతాపూర్వకంగా

**డింపీ గుప్తా**



స్వశక్తిపై నమ్మకం:
బండి మోహన్‌కుమార్ గాథ
https://youtu.be/Esj6hevaY_E
మోహన్ దృష్టి పునరావాస కేంద్రంలో ఐటీ శిక్షకుడిగా పనిచేస్తున్నారు.



స్వశక్తిపై నమ్మకం:
టి వి ఐశ్వర్య గాథ
https://youtu.be/Y2F8xU_R72o
ఐశ్వర్య దృష్టి పునరావాస కేంద్రంలో కౌన్సిలర్‌గా పనిచేస్తున్నారు.